# లవంగాలు

నిద్రపోతోన్న శ్యామ్‌ని రెండు మూడు సార్లు లేపితేగాని అతనికి తెలివిరాలేదు. అసలే మొద్దునిద్దర మనిషి అతను. రెండు నెలల కిందట నాలుగోసారి ఉద్యోగం పోయాక అతనికి ఏమైనా సుఖం అంటూ వున్నా అశాంతి ఏ మాత్రమైనా తగ్గినా అది నిద్రలోనే. నిద్రపోతోన్న వాళ్ళకి జ్ఞాపకాలూ ఆలోచనలూ వుండవు. కొంతమందికి కలలు వొస్తాయి. అదృష్టవంతులకి టెక్నికలర్ రొమాంటిక్ కలలూ, శ్యామ్ లాంటి వాళ్ళకి పీడకలలూ వొస్తాయి.

అలాటి ఒక పీడకలనించి లేచినా అతనికి వొణుకుతగ్గలేదు. ఎదురుగా అందంగా చిరునవ్వుతో నిలబడ్డ రాజీని చూసేసరికి కూడా అతనికి వొణుకు తగ్గలేదు అతని కల ఆమెని గురించే. రాజీ అతన్ని కాలదన్ని వెళ్ళిపోయినట్టు. అతని చేతగానితనాన్నీ, నిరుద్యోగాన్నీ, తెలివితక్కువనీ తిట్టినట్టు!

"ఎందుకలా వొణికిపోతావు శ్యామ్? నేనేం దయ్యాన్ని కాదులే" అంది రాజీ ఆమె కంఠ స్వరంలో రెచ్చగొట్టే ఏదో గుణం ఉందని శ్యామ్‌కి ఒక సారి అనిపించింది రెండేళ్ళ కిందట పెళ్ళి అయిన కొత్తలో. ఆ తరవాత అతనామాట మరిచిపోయాడు.

"కాదు రాజీ! నువ్వు దేవతవి" అన్నాడు శ్యామ్ మనసారా.

"మొద్దబ్బాయిగారికి ఉదయమే కవిత్వం వొస్తోందే! లేచి ముఖం కడుక్కో, కాఫీ తెస్తాను" అంది రాజీ.

"అలాగే రాజీ!" అంటూ లేచి వెళ్ళి అతను వొచ్చేసరికి రాజీ కాఫీ తెచ్చి ఇచ్చింది. ఈ మధ్య అతనే లేచి కాఫీ చేస్తున్నాడు. రాజీ ఇలాగ ఉదయం కాఫీ ఇస్తోంటే అతనికి ఉద్యోగం దొరికి పెర్మనెంటయినంత సంతోషంగా వుంది.

అతను కాఫీ తాగగానే కప్ తీసుకుని "హేపీ బర్త్ డే" అంది రాజీ.


ఉగాదులూ ఉషస్సులూ లేని శ్యామ్‌కి ఆనందమూ ఆశ్చర్యమూ కలిగేయి.

"థేంక్యూ! నేను మరిచేపోయాను" అన్నాడు.

"నేను మరిచిపోలేదుగా!" అంటూ ఆమె అతని చేతిలో ఒక పెద్ద పేకెట్ పెట్టింది.

"ఇదేమిటీ?" అన్నాడు శ్యామ్ పేకెట్ జాగ్రత్తగా తెరుస్తూ. రాజీ చిరునవ్వుతో అలాగే నిలబడింది. ఆ పేకెట్‌లో రెండు పంట్లాలూ. రెండు షర్టులూ వున్నాయి. మంచి రకంవి.

"రాజీ!" అన్నాడు శ్యామ్ ఉద్వేగంగా. ఈ మధ్య సంసార భారం అంతా రాజీయే వహిస్తోంది. తాను పైసా లేకపోయినా కనీసపు అవసరాలకి తక్కువ లేకుండా చేస్తోంది. ఎలాగ అని అడిగితే చెప్పదు. కాని "శ్యామ్! మనం ఎంత ప్రేమించుకున్నామో జ్ఞాపకం ఉందా?" అని అడిగింది ఒకసారి అలాటి ప్రశ్న వేస్తే.



"ఇప్పుడూ అంతే రాజీ! నా ప్రాణానివి నువ్వు. నువ్వు లేకపోతే ఒక గంట కూడా ప్రాణంతో ఉండలేను" అన్నాడు శ్యామ్ మనసారా. కాలేజీలో చిరునవ్వులు, చిన్న పలకరింపులూ, చిన్న చిన్న కబుర్లూ. పెద్ద పెద్ద కబుర్లూ. చిన్న షికార్లూ పెద్దషికార్లూ అయాక సప్తమ పదంగా ఆమెని ఇల్లాలుగా చేసుకున్నాడు. ఉద్యోగం చిన్నదైతేనేం దొరకడమేమిటి ముహూర్తం పెట్టించడం ఏమిటి ఒకసారే జరిగాయి. కలవారి పిల్ల కాదు రాజీ. ఆమె శీలం మంచిది కాదని శ్రేయోభిలాషులు శ్యామ్‌కి చెప్పి చూశారు. అవన్నీ ఆమెకి చెప్పి నవ్వాడు శ్యామ్. "నువ్వనుకున్నంత మంచిదాన్ని కాదు శ్యామ్! ఆలోచించి మరీ అడుగు వెయ్యి" అంది రాజీ ఒకసారి. "నువ్వేం చేస్తే అదే మంచి!" అన్నాడు శ్యామ్ మనసారా.

"బాగున్నాయా?" అంది రాజీ

"ఎక్సలెంట్! కాని ఇంట్లో కూర్చుని తినే నిరుద్యోగికి ఇవన్నీ ఎందుకు రాజీ? నీమీద ఇప్పటికే భారంఎక్కువై పోయింది" అన్నాడు శ్యామ్. కొన్ని నెలలనుంచి ఆమెకి అంత ఆరోగ్యంగా ఉన్నట్టులేదు తొమ్మిది కాకుండా నీరసంగా నిద్రపోతోంది. అక్కడా అక్కడా పార్ట్‌టైమ్ జాబ్స్ చేశాక ఆమెలో ఓపికలేదు. బయటికేమీ కనిపించకపోయినా శ్యామ్‌కి తెలుసును.

"ఈ రోజునుంచీ నువ్వు నిరుద్యోగివి కాదు శ్యామ్! — మూన్‌లైట్ కంపెనీలో నీకు చిన్న ఉద్యోగం దొరికింది. ఇదిగో నీకు బర్త్‌డే గిఫ్ట్‌గా ఆర్డరు."

అయిదు సెకండ్లలో చదివి ఆమెని కౌగిలించుకోబోయాడు.

ఆమె తప్పించుకుని, "లేచి తయారవు. తొమ్మిది నుంచి ఆఫీసు .. ఈసారి ఎలాగో దొరికింది వుద్యోగం. పరిస్థితి చూశావుగా! చాలా జాగ్రత్తగా పనిచెయ్యి ప్రొప్రయిటర్ వయసులో చిన్నవాడని అతన్ని తక్కువగా అంచనావెయ్యకు. అతను చండశాసనుడు. మూడు సార్లు వుద్యోగం పోయింది నీకు. ఇది చివరి ఛాన్సు" అంది రాజీ.

అతి జాగ్రత్తగా ఉంటాను కదా! నువ్వే చూద్దూగాని రాజీ అన్నాడు!—" అన్నాడు శ్యామ్. ఆ మాటలు అతని అంతరాంతరాలలో నించి వచ్చాయి

"గుడ్. టైము కూడా వుండదు ఆఫీసు. టైముకి వెళ్ళు— ఉదయం టిఫిన్ చేసి ఇస్తాను". అంది రాజీ. అలాగేనని వాగ్దానం చేశాడు శ్యామ్.

టైముకి ముందే చేరాడు శ్యామ్. ఆ తరువాత కూడా రోజూ అలాగే ఆఫీసుకు వచ్చి తన పని అతి శ్రద్ధగా చేసేవాడు.


# నాటక రంగం

"ట్రీ కప్పులో తుఫాన్" నాటికకు శ్రీ డి రాజేశ్వరరావు ప్రాణం పోశారు. ఆయన పాత్ర పోషణ స్టేజీగా వుంటుందని కొంత వరకు అతిగా నటిస్తారని నేనిదివరలో భావించాను ఈ పాత్ర పోషణలో కూడా ఈ లోపాలు కనపడకపోలేదు. కానీ కొన్ని కొన్ని క్షణాల్లో ఎంతో ఆనందాన్ని కలిగించింది ఆయన నటన. కొన్ని కొన్ని శరీరభంగిమలు మాట విరుపులు మర్చిపోవడంకష్టం" ఇవి కీర్తిశేషులు ప్రవీణ్ గారన్న మాటలు.

శ్రీ డి. రాజేశ్వరరావు నటన. అందులోని మెళకువలు ఎవరిదగ్గరా నేర్చుకోలేదు. ఆనాడు పూర్వపు నైజాం రాష్ట్రంలో అలాంటి అవకాశాలు లేవు. పైగా తెలుగు సాహిత్యం కళలు మరుగున పడివున్నాయి. అందువల్లే స్వయంకృషితో. జీవితానుభవంతో. పాత్రల స్వరూప స్వభావాలను అవగతం చేసుకుని అన్వయించుకుని శ్రీ రాజేశ్వరరావు తెలుగు నాటకాలకు జీవం పోశారు.

'నూనూగు మీసాల పోరగాడు' ముసలి వేషం వేసి ప్రేక్షకులను రంజింపచేయడం చూసి. ఆంధ్ర పితామహ శ్రీ మాడపాటి హనుమంతరావు ఆనందంతో కౌగలించుకుని శ్రీ రాజేశ్వరరావును అభినందించారు.

శ్రీ రాజేశ్వరరావు అప్పటి డక్కన్ రేడియోలో కళాకారుడు. నిజాం ప్రభుత్వ రైల్వేలో గుమాస్తా. సినిమా థియేటర్లలో ఉదయం పూట నాటకాలాడేవారు ఆనాడు తెలుగువారు ఒకచోట సమావేశమయ్యేందుకు భాష. సాహిత్యం. లలిత కళలు అభివృద్ధి చేసుకునేందుకు నాటక ప్రదర్శనలు బాగా ఉపకరించాయి. శ్రీ దాశరథి. వేలూరి సహజానంద. బుచ్చిబాబు. గోపీచంద్ లాంటి ప్రముఖుల సాంగత్యం. శ్రీ చిల్లర భావ నారాయణరావు కె యల్. నరసింహారావు పోతుకూచి సాంబశివరావుల సాన్నిహిత్యం శ్రీరాజేశ్వరరావుగారికి బాగా వుపకరించాయి



శ్రీ డి. రాజేశ్వరరావు

ఆంధ్రప్రదేశ్ అవతరణ. దక్షిణమధ్య రైల్వే ప్రారంభం వల్ల శ్రీ రాజేశ్వరరావు దారి. పరిధి. ప్రాచుర్యం విస్తృతమైనాయి. సెక్రటేరీయట్ కల్చరల్ ఎసోసియేషన్ ప్రదర్శించిన "మనిషిలో మనిషి". "సత్యం సుందరం" నాటకాలకుదర్శకత్వం వహించి ఆ సంస్థకు విలువ తెచ్చారు. గోపీచంద్ గారి "అభాగిని" మునిమాణిక్యంగారి "గృహప్రవేశం" బుచ్చిబాబుగారి "ఆత్మవంచన" పద్మరాజు "వెలుగు నీడలు" చిల్లర భావ నారాయణగారి "శకుంతల". "పదవులు-పెదవులు" నాటకాలకుదర్శకత్వం వహించి కొన్నిటిలో పాత్రలు ధరించి శ్రీ రాజేశ్వరరావు ఎందరో నటులకు. రచయితలకు మార్గదర్శకులైనారు.

హైదరాబాదు రేడియో. దూరదర్శన్ లలో "ఏ" క్లాస్ కళాకారుడుగా ఎన్నో నాటకాలలో పాల్గొన్నారు. వివిధ సంస్థలు నిర్వహించిన నాటక పోటీలకు న్యాయనిర్ణేతగా వెళ్ళి ఆ పదవికి గౌరవం తెచ్చారు. అందుకే "అగ్గి గుండెలు" నాటకం ఇంత అందంగా రూపొందటానికి ముఖ్యకారకులు శ్రీ రాజేశ్వరరావు. ఒకే సెట్టింగుతో ఒక్కొక్క రంగంలో ఒక్కొక్క భాగం వేపు మన దృష్టిని కేంద్రీకరింపచేయడంలో దర్శకత్వపు నైపుణ్యంద్యోతకమవుతుంది" అని ప్రశంసించారు ప్రఖ్యాత విదుషీమణి శ్రీమతి వి యస్ రమాదేవి.

యాభై మూడేళ్ళ వయస్సులో కూడా రాజేశ్వరరావు రంగస్థలానికి దూరమైనా కళాకారుడుగా ప్రజలకు రేడియో. టి.వి. ద్వారా సన్నిహితంగానే ఉన్నారు.

—తారక రామారావు

---

రాజీ సలహా ప్రకారం ఎవరితోనూ మాటలాడేవాడుకాడు! మూడోరోజునించీ టిఫిన్ తెచ్చుకుని (లంచ్ టైములో) ఒక మూల కూర్చుని తినేవాడు. గుర్నాధం ఒక్కడే అతన్ని పలకరించేవాడు. కాని అతనూ శ్యామ్ ప్రవర్తన గమనించి దూరంగా ఉండేందుకు ప్రయత్నించేవాడు స్వతహాగా కలిసికట్టు మనిషి అతను.

ఒక రోజు శ్యామ్ టిఫిన్ తెచ్చుకోవడం మరిచిపోయాడు అదిగమనించి గుర్నాధం కేంటీన్ లో తినమని సలహా ఇచ్చేడు. శ్యామ్ దగ్గర డబ్బులేదు అప్పు తీసుకోవడం రాజీ వొద్దన్న పని ఇంటికి వెళ్ళాలంటేభయం. లంచిలో నిమిషం కూడా ఎక్కువ తీసుకోడం రూల్సుకి విరుద్ధం.

"ఎంత దూరం మీ ఇల్లు?" అన్నాడు గుర్నాధం ఒక మైలే అని విని. "మనకి ముప్పావుగంట లంచ్ అవరు. వెళ్ళి లంచి తినేసిరా! ఈ సాయంత్రం ఓ.టీ. కూడా చెయ్యాల్లాగ ఉంది" అన్నాడు. అతనికి శ్యామ్ మీద జాలీ అభిమానమూను.

శ్యామ్ సందేహిస్తూనే బయలుదేరేడు. ఇంటికి దగ్గర అవుతున్నకొద్దీ అతనికి రాజీ ఏమంటుందోనన్న భయం ఎక్కువ కాసాగింది. ఈ ఉద్యోగంపోతే ఇంక ఆత్మహత్య మాత్రమే శరణ్యం.

ఇంటికి చేరి గుమ్మం దగ్గరికి వెళ్ళేసరికి శ్యామ్ కి భయం ఎక్కువ అయింది. తిరిగి వెళ్ళిపోదామనిపించింది. వెనక్కి తిరిగేడు లోపలినుంచి నవ్వులు వినిపించాయి.

శ్యామ్ కి చెమట పట్టింది. రెండు నిమిషాలలో ఆఫీసుకి తిరిగి వొచ్చేశాడు. అది సైకిల్ కాదు. విమానం అనిపించేలాగ. లంచ్ టైమ్ ఇంకా పదైదు నిమిషాలు వుంది.

"అప్పుడే వచ్చేశావా?" అన్నాడు గుర్నాథం బ్రెడ్ముక్క నములుతూ.

"మాగొప్ప సలహా ఇచ్చావులే! నా ఉద్యోగం పోయివుండును!" అన్నాడు శ్యామ్ దూరంగా వెళ్ళికూర్చుంటూ. ప్రొప్రయిటర్ గొంతూ. నవ్వూ అతని చెవుల్లో ప్రతిధ్వనించాయి. కొద్దిలో గండం తప్పింది అనుకున్నాడు మంచి నీళ్ళు తాగడానికి వెళుతూ.